ChimataMusic.com

# పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

**చిత్రం: మనుషులు మారాలి (1969)**

**పాడినవారు:** V రామకృష్ణ, P సుశీల

**గీతరచయిత:** ??

**సంగీతం:** K V మహదేవన్

---

**పల్లవి:**

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

పాపాయి నవ్వినా.. పండగే వచ్చినా..

పేదల కన్నుల కన్నీరే..

పాపాయి నవ్వినా.. పండగే వచ్చినా..

పేదల కన్నుల కన్నీరే..

నిరుపేదల కన్నుల కన్నీరు॥

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

**చరణం 1:**

కార్తీక మాసాన, ఆకాశ మార్గాన, కనువిందు చేసేను జాబిల్లి..

కార్తీక మాసాన, ఆకాశ మార్గాన, కనువిందు చేసేను జాబిల్లి..

ఆషాఢ మాసాన.. మేఘాల చెరలోన.. అల్లాడిపోయెను జాబిల్లి..

ఆషాఢ మాసాన.. మేఘాల చెరలోన.. అల్లాడిపోయెను జాబిల్లి..

అల్లాడిపోయెను జాబిల్లి!!

నిద్దురపో.. నిద్దురపో.. ముద్దుల పాపా నిద్దురపో!!

నిద్దురపో.. నిద్దురపో.. ముద్దుల పాపా నిద్దురపో!!

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

## చరణం 2:

వైశాఖ మాసాన, భూదేవి సిగలోన, మరుమల్లె చెండౌను జాబిల్లి..

శ్రావణ మాసాన.. జడివాన ఒడిలోన.. కన్నీటి కడవౌను జాబిల్లి..

కన్నీటి కడవౌను జాబిల్లి..

నిద్దురపో.. నిద్దురపో.. ముద్దుల పాపా నిద్దురపో!!

నిద్దురపో.. నిద్దురపో.. ముద్దుల పాపా నిద్దురపో!!

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు..

పాపాయి నవ్వాలి, పండగే రావాలి, మా ఇంట కురవాలి పన్నీరు!!